క్లుప్తంగా

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి


లోత్తొర్రె గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ

జన్నారం: మండలంలోని లోత్తొర్రె గ్రామంలో లక్సెట్టిపేట సీఐ కృష్ణ, జన్నారం ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో శనివారం కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లల్లో సోదాలు జరిపారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నందునా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలకు ధైర్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అపరిచితులు గ్రామానికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొత్తవారికి ఆశ్రయం ఇవ్వకూడదన్నారు. అనుమానాస్పదంగా కనిపించిన వారి వివరాలను తెలియజేయాలని సూచించారు. ఎవ్వరికి భయపడకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కామన్‌పల్లి, దేవునిగూడ, కిష్టాపూర్ గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.

కాంగ్రెస్ ప్రచారం


రాంపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న సురేఖ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామంలోని రాంపూర్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు అమలు చేసేలా ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీ హామీలను, ఇంటింటా ప్రతి ఒక్కరికీ వివరించారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో విస్తృతంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి, నాయకులు అంకం కృష్ణమూర్తి, శ్రీశైలంగౌడ్, సాంబారి కుటుంబరావు, శంకర్, సురేందర్, రామారావు, స్థానికులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలోని సెల్ఫీపాయింట్ వద్ద శనివారం మున్నూరు కాపు సంఘం నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, గౌరవ అధ్యక్షుడు గొంగ్ల శంకర్, నియోజకవర్గం అధ్యక్షుడు గాదే సత్యం, నాయకులు పాల్గొన్నారు. ప్రశంసపత్రాన్ని కరస్పాండెంట్ ఠాగూర్ అఖిలేందర్ సింగ్ అందజేసి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


విజేతలకు సర్టిఫికెట్స్ ప్రదానం

కోటపల్లి: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు. వాలీబాల్ అండర్ 14విభాగంలో కే.శృతి, అండర్ 17 చంద్రకళ, అంజలి, వసంత, అనూషలు ఎంపికైనట్లు వివరించారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఎన్నికల్లో జనసేన పోటీ

జన్నారం: వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మూడు చోట్ల జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ నరేందర్ నాయక్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ఖానా పూర్ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేశారని తెలిపారు. నవంబర్‌లో పవన్‌కళ్యాణ్ ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. సమావేశంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.


అటవీప్రాంతంలో జింకలు


సేదతీరుతున్న నక్కలు


నెమలి


నీలుగాయి

గట్టి నిఘా.. తగ్గిన వేట

సండే స్పెషల్

- వన్యప్రాణుల సంరక్షణపై విస్తృతంగా అవగాహన
- వేటను అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు
- సత్ఫలితాలిస్తున్న అటవీశాఖ చర్యలు
- అరుదైన వృక్షాలు, జంతువులకు నిలయంగా కోటపల్లి అటవీప్రాంతం


అటవీప్రాంతంలో ఏర్పాటు చేసిన వాచ్‌టవర్

కోటపల్లి: అడవులు పచ్చగా ఉంటేనే వర్షాలు కురుస్తాయి. అప్పుడే పంటలు సంవృద్ధిగా పండుతాయి. మరి అడవులు పెరగాలంటే వన్యప్రాణులను సంరక్షించాలి. అడవుల సంరక్షణకు ప్రభుత్వాలు సైతం ప్రత్యేక చట్టాలు రూపొందించాయి. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో ప్రాణహిత కృష్ణజింకల అభయారణ్యం, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులను సంరక్షించేందుకు 1977జనవరి 24న చట్టం రూపొందించారు. సమాజంలో మనుషులతో పాటు అనేక రకాల జీవరాశులు మనుగడ సాగిస్తున్నాయి. మనుషులు ఆహారం కోసం పలు రకాల జీవులను వధిస్తున్నారు. వన్యప్రాణులను వేటాడుతున్నారు. దీన్ని నివారించేందుకు 50ఏళ్ల క్రితం వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని రూపొందించారు. ప్రత్యేకించి వైల్డ్‌లైఫ్ చట్టాన్ని ఏర్పాటు చేశారు. అయితే స్మగర్లను అరికట్టేందుకు ఫారెస్టు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంతో అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడమే దీనికి నిదర్శనం. అడవుల్లో పులి, చిరుత, నెమలి, ఎలుగుబంటి, కుందేళ్లు, పక్షులు, మొసళ్ల వంటి ప్రాణులు స్వేచ్ఛగా సంచరించేందుకు వైల్డ్‌లైఫ్ చట్టం ఏర్పాటు చేశారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా వన్యప్రాణులను సంహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి. కానీ చట్టాలపై అవగాహన లేనివారు, ఉన్నా పట్టించుకోని వారు వన్యప్రాణులను యథేచ్ఛగా వధిస్తున్నారు.

కృష్ణజింకల అభయారణ్యంపై దృష్టి..

కోటపల్లి మహారాష్ట్ర సరిహద్దుతో ప్రాణహిత, గోదావరి నదుల అనుసంధానంగా ఉండటం విస్తారంగా అటవీ ప్రాంతం కావడంతో జంతువుల పెరుగుదలకు అనువుగా ఉంది. కృష్ణజింకల అభయారణ్యం సుమారుగా 136చదరపు కిలోమీటర్లు ఉండగా, కోటపల్లి మండలంలోని వెంచపల్లి గ్రామ అటవీ ప్రాంతం నుంచి లింగన్నపేట మీదుగా బొప్పారం, ఆలుగామ, కొండంపేట, అన్నారం మీదుగా అటవీప్రాంతంలో కృష్ణజింక అభయారణ్యంగా సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. వివిధ కారణాలతో రోజురోజుకూ వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న తరుణంలో, వాటి సంరక్షణకు అటవీ శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితానిస్తున్నాయి. అటవీ ప్రాంతంలోనే గడ్డి క్షేత్రాలు అభివృద్ధి చేసి ఆహారం, నీరు కొరత తీర్చేందుకు అటవీ ప్రాంతాల్లోనే మధ్యమధ్యలో వాచ్ టవర్స్, సాసర్ పీట్లు, నీటి కుంటలు, చెరువులు, సోలార్‌తో మోటార్లను ఏర్పాటు చేశారు.

అవగాహన కల్పిస్తున్నాం

వన్యప్రాణుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ర్యాలీలు, ప్రదర్శనలు, అటవీప్రాంతాల్లో పెట్రోలింగ్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నాం. ఎవరైనా వన్యప్రాణులను సంహరించే ప్రయత్నం చేసినా, వాటికి హానీ కలిగించినా కఠిన చర్యలు తప్పవు.

\- రవి, ఎఫ్ఆర్వో, కోటపల్లి

అరుదైన వన్యప్రాణులు.. పులి ఆవాస కేంద్రాలు...

కోటపల్లి అటవీప్రాంతంలో వివిధ రకాల ఔషధ మొక్కలతో పాటు అరుదైన వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అటవీశాఖ అధికారుల లెక్కల ప్రకారం అటవీ ప్రాంతంలో సుమారుగా కృష్ణజింకలు 130, చుక్కల దుప్పులు 410, కొండగొర్రెలు 320, కుందేళ్లు 92, సాంబర్లు 13, నీలుగాయిలు 70, కనుజులు 60, అటవీ పందులు 6800, నెమళ్లు 48, చౌసింగాలు 60,

మాంసాహార జంతువులు...

పులులు 1, చిరుత 1, సాంబారు 16, నక్కలు 160, తోడేళ్లు 42, అడవి కుక్కలు 60, అడవిపిల్లులు 36, ఎలుగుబంట్లు 10, కొండముచ్చులు 21, ఇలా వన్యపాణుల సంఖ్య గతంలో కంటే ఇప్పుడు రెండింతలు గణనీయంగా అభివృద్ధి చెందుతున్నాయి. పులికి కోటపల్లి మండల అడవీ ప్రాంతం మహారాష్ట్రతో సరిహద్దుగా ఉండటం, అటవీ ప్రాంతం దట్టంగా ఉండటంతో పులి ఆవాసంగా కూడా ఏర్పరుచుకుని ఇక్కడే తిరుగుతుంది. పులి సంచరించే ప్రాంతాలతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు అటవీ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

- ఎమ్మెల్యే దివాకర్‌రావు


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, అన్ని వర్గాల ప్రజలకు ఏదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 18వ వార్డు భగవంతం వాడలో ప్రజలతో ఆయన మాట్లాడి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వార్డుల్లో ఎస్‌డీఎఫ్ నిధులను మంజూరు చేసి, సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులను చేపడుతున్నామని, మరోసారి మంచిర్యాలలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

రుణాలు అందించాలి


మాట్లాడుతున్న ఒడ్డెర కులస్తులు

జన్నారం: ఒడ్డెర కులస్తులకు ఒడ్డెర బంధు పథకం అమలు చేసి రుణాలు అందించాలని ఒడ్డెర సంఘం మండల అధ్యక్షుడు బొంతల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలకు ప్రోత్సాహం అందించి, ఒడ్డెరలను విస్మరించడం సరికాదన్నారు. అనంతరం జన్నారం మండల ఒడ్డెర సంఘం కార్యవర్గాన్ని నియమించారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా బొంతల గోపి, అధ్యక్షుడిగా బొంతల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా మహేశ్, ప్రధాన కార్యదర్శిగా బొంతల రాజు, కోశాధికారిగా కృష్ణ, సలహాదారులుగా ఎల్లయ్య, కిషోర్, సభ్యులను నియమించారు.

కులవృత్తులకు ఆర్థిక చేయూత అందించాలి

- దుబ్బుల కొలుపు కళాకారుల డిమాండ్


మాట్లాడుతున్న జునుగరి దుర్గయ్య

మంచిర్యాలరూరల్(హాజీపూర్): బీసీ కులాలకు అందజేస్తున్న రూ.1లక్ష రుణాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దుబ్బుల కొలుపు కళాకారులకు కూడా వర్తింపజేయాలని తెలంగాణ దుబ్బుల కొలుపు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జునుగరి దుర్గయ్య డిమాండ్ చేశారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తరతరాలుగా దుబ్బుల కొలుపునే వృత్తిగా చేసుకుని జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు నేడు దీనస్థితిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఆర్థిక చేయూత పొందని తమకు, కులవృత్తులకు అందజేసే రూ.1లక్ష ఆర్థిక సాయాన్ని అందించి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలన్నారు. సాంస్కృతిక శాఖలో స్థానం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, ప్రమాద మృతులకు రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉచిత బీమా వసతి కల్పించాలని, వాయిద్య పరిపరాలు, దుస్తులు, ఆభరణాలు, గజ్జెలు, డోళ్లు ఉచితంగా అందజేయాలని, కళాకారుల కుటుంబాలకు ఇంటి స్థలాలు, మూడెకరాల భూమి ఇవ్వాలని, రూ.రెండు వేల పెన్షన్ ఇప్పించాలని, దేవాలయాల్లో ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో దుబ్బుల కళాకారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు జునుగరి నారాయణ, ప్రధాన కార్యదర్శి జునుగరి రాజ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మండల అధ్యక్షుడు బొడిరి రాము, ప్రధాన కార్యదర్శి సొతకారి సురేశ్, చెన్నూర్ డివిజన్ అధ్యక్షుడు రాజేశ్ పాల్గొన్నారు.

సిక్కా ఫిట్ ప్రతినిధిగా నజీరుద్దీన్


నియామకపత్రం ఇస్తున్న సిక్కా ప్రతినిధులు

శ్రీరాంపూర్: డివిజన్లోని ఆర్కే 6గనికి సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ (సిక్కా) ఫిట్ ప్రతినిధిగా వెంబడి సంతోష్‌కుమార్‌ను నియమించారు. ఈ మేరకు అసోసియేషన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కన్నం సాంబయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు ముస్కె సమ్మయ్య శనివారం గని మేనేజర్ తిరుపతిని కలిసి నూతన ఫిట్ ప్రతినిధిని పరిచయం చేశారు. ఇక నుంచి సమస్యల పరిష్కారం కోసం నజీరుద్దీన్ సమర్పించే వినతులను స్వీకరించి క్లర్కుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మేనేజర్‌కు సూచించారు. గనిలో కాలం చెల్లిన కంప్యూటర్లను మార్చి కొత్త కంప్యూటర్లను అందించాలన్నారు. ఒకే క్లర్కు రెండు ఆథరైజేషన్‌లో ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ ఏరియా కార్యదర్శి శ్రీధర్, ప్రతినిధులు సునీల్ కుమార్, మహేష్, బదిలీ బుచ్చయ్య, ప్రసాద్ రావు, గణపతి, మహేష్, రాధాకృష్ణా పాల్గొన్నారు.

ఆన్‌లైన్ డ్రాయింగ్‌లో విద్యార్థిని ప్రతిభ

జైపూర్: మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన చిప్పకుర్తి శ్రీనివాస్-మల్లేశ్వరి దంపతుల కుమార్తె చిప్పకుర్తి వెన్నెల హైదరాబాద్‌లోని కాసుల చిత్రకళ అకాడమీ ఆధ్వర్యంలో రామాయణం మీద ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ డ్రాయింగ్ కాంపిటేషన్‌లో మెరిట్ సాధించి ప్రశంసపత్రం అందుకుంది. తండ్రి శ్రీనివాస్ చిత్రకారుడు కావడంతో వెన్నెల చిన్ననాటి నుంచి తండ్రి చేసే చిత్రాలను చూసి తనూ కూడా డ్రాయింగ్ మీద ఇష్టంతో డ్రాయింగ్ నేర్చుకున్నట్లుగా తెలిపారు. ప్రస్తుతం వెన్నెల బెల్లంపల్లి సెయింట్ ఆంటోని పాఠశాలలో పదో తరగతి చదువుతుండగా కాసుల చిత్రకళా అకాడమీ ద్వారా అందించిన ప్రశంసపత్రాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఠాగూర్ అఖిలేంధర్ సింగ్ అందజేసి అభినందించారు.


ప్రశంసపత్రం అందుకుంటున్న వెన్నెల

విద్యాసామగ్రి అందజేత

బెల్లంపల్లి: బెల్లంపల్లి అర్పణం మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ సేవా భారత్ సహకారంతో బెల్లంపల్లి మండలం చాకేపల్లి, కన్నాల గ్రామాల్లో, తాండూర్ మండలం అచ్చులాపూర్, కన్నెపల్లి మండలం కన్నెపల్లి, చర్లపల్లి గ్రామాల్లోని వయోజన విద్యాకేంద్రాల వలంటీర్లకు పుస్తకాలు, పలకలు, డూమ్ లైట్లు, పండ్ల మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో సేవా భారత్ కో ఆర్డినేటర్ ప్రవీణ్, ట్రస్ట్ డైరెక్టర్ డొంగరి అర్పణ్, వలంటీర్లు కవిత, మమత, అరుణ, శ్రావణి, ఇందు, వయోజనులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రవీణ్


బెల్లంపల్లి: బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు


ఆర్‌కేపీ అమ్మాగార్డెన్స్‌లో...


జిల్లా కేంద్రంలోని గౌతమినగర్‌లో...


చెన్నూర్ న్యూ లయోల పాఠశాలలో...







పూల పండుగ ప్రారంభం




మంచిర్యాలఅర్బన్/నస్పూర్/లక్సెట్టిపేట/కాసిపేట/దండేపల్లి/చెన్నూర్/రామకృష్ణాపూర్/బెల్లంపల్లి/పాతమంచిర్యాల/మంచిర్యాలరూరల్(హాజీపూర్): తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలి పూల బతుకమ్మతో ఆరంభమైన బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్నాయి. ప్రకృతిలో విరబూసిన తంగేడు, కట్ల, గునుగు, బీర, సీతమ్మ జడ తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చి ఆడిపాడారు. బస్తీ కూడళ్లు, ఇళ్ల ముంగిళ్లలో ఆనందంగా పాటలు పాడుతూ, జోష్‌గా వేడుకలను జరుపుకున్నారు. పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆడిపాడారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు


ఎస్ఆర్ఆర్ కళాశాలలో...


మంచిర్యాల వొకేషనల్ కళాశాలలో

మంచిర్యాలఅర్బన్: తొలి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలను పట్టణంలోని ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాలలో, మంచిర్యాల వొకేషనల్ జూనియర్ కళాశాలలో, శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ కళాశాల చైర్మన్ పెట్టం మల్లయ్య, కరస్పాండెంట్ సంగ మానయ్య, వృతి విద్యా వొకేషనల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస్ వేర్వేరుగా మాట్లాడారు. కార్యక్రమాల్లో ఎస్ఆర్ఆర్ కళాశాల డైరెక్టర్లు శ్రీకర్, రాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వొకేషనల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీదేవి, మహిళ అధ్యాపకులు సౌమ్య, సుధారాణి, పల్లవి, మహలక్ష్మి, రాకేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




బతుకమ్మతో మహిళ




సోమగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నస్పూర్‌లో...


గుడిపేటలో...


బతుకమ్మలతో మహిళలు

జోనల్ క్రీడల్లో మంచిర్యాల డివిజన్ ద్వితీయ స్థానం


ద్వితీయ స్థానంలో నిలిచిన మంచిర్యాల డివిజన్ విద్యార్థులు

మంచిర్యాలటౌన్: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 12, 13 తేదీల్లో ఆసిఫాబాద్‌లో నిర్వహించిన జోనల్‌స్థాయి క్రీడా పోటీల్లో మంచిర్యాల డివిజన్ ద్వితీయ స్థానం సాధించి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిందని జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి బండ జీవరత్నం తెలిపారు. ఈ పోటీల్లో మంచిర్యాల, ఆసిఫాబాద్, జైనూర్, కాగజ్‌నగర్ డివిజన్ విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించగా, మంచిర్యాల డివిజన్ విద్యార్థులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. అండర్ 14 బాలురు 600 మీటర్లు 2వ స్థానం భీము, 3వ స్థానం కిరణ్‌లు, డిస్కత్రోలో 2వ స్థానంలో జే.రాహుల్, అండర్ 17 బాలురులో 800మీటర్ల డిస్కత్రోలో టి.ఆకాష్ మొదటి స్థానం, శంకర్ ప్రసాద్ అండర్ 14ఖోఖోలో ద్వితీయస్థానం, 100మీటర్లు, 400మీటర్లలో విక్రమ్ మొదటి స్థానం, సాయిచరణ్ 800మీటర్లలో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు బాలికల విభాగంలో అండర్ 17డిస్కస్‌త్రోలో ద్వితీయ స్థానం ఎస్.ప్రమీల, కె. అనూషాలు సాధించగా, టెన్నికైట్‌లో రవళి మొదటిస్థానం, సంధ్యారాణి చెస్‌లో ద్వితీయ స్థానం సాధించారు.